తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ




RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 8, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-

# జననం నీవే..గమనం నీవే

## నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవం

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్

## ఓ మహిళా.. నీకు వందనం...

ఆకాశంలో సగం ఆమె.. అందరి చిరునవ్వు ఆమె..
అవని అంత ఆమె.. ఆశల దీపం, ఆహ్వానాల సౌధం
ఆమె.. అనంతమౌన ఆనందాల కెరటం ఆమె...
ఆమె వెంటే ఆత్మ సర్యం... ఆమె ఉంటే సంతోషాల
ధైర్యం.. ఆమె ఉంటే పంచభక్ష పరమాన్నాం..ఆమె
చూపు పండు వెన్నెల కాసేంత సేపు.. ఆమె తోనే
జీవితం.. ఆమెతోనే పయనం... ఆమెతోనే అంతం..
ఆమె తోనే అనంతం..సృష్టికి ప్రతిసృష్టిగా..
నవమాసాలు మోసి కని పెంచి కంటికి రెప్పలా
కాపాడుకుంటుంది.. తొలి అడుగు తానై
నడిపిస్తుంది.. తెగువకు, త్యాగానికి ప్రతిరూపం...
అందుకే ఆత్మీయతతో అనురాగాన్ని పంచిన
శాంతమూర్తి వందనం.. నీకు శతకోటి వందనం...



స్త్రీ లేకపోతే జననం లేదు. . లేకపోతే గమనం లేదు... .లేకపోతే సృష్టిలో జీవం లేదు.. .లేకపోతే అసలు సృష్టే లేదంటూ మహిళలకు ఏంతో ప్రాధ్యాన్యత నిచ్చారు. జన్మనిచ్చిన తల్లిగా.. జీవితాన్ని పంచుకున్న భార్యగా..రక్తాని పంచుకునే తోబుట్టువుగా.. మలి దశలో నేనున్నానని తల్లిదండ్రులకు అండగా నిలిచే కుమార్తెగా.. జన్మనివ్వక పోయిన తల్లిగా చేరదీసే వదినగా... ఇలా మహిళ తాను జన్మించిన దగ్గర నుంచి శ్వాస విడిచే వరకు ప్రతి దశలోను తోడు నీడలా అండగా నిలుస్తుంది.

-మిగతా2లో



## రేపు అన్ని పార్టీల ఎంపీల సమావేశం

- ఎంపిలకు ఫోన్ ద్వారా డిప్యూటీ సిఎం భట్టి ఆహ్వానం
- ప్రజాభవన్‌లో ఈ సమావేశం ఏర్పాటు

అక్షర విజేత, హైదరాబాద్:

కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, అధ్యక్షతన శనివారం ఉదయం 11 గంటలకు ప్రజాభవన్ లో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వద్ద అపరిష్కృతంగా ఉన్న రాష్ట్రానికి సంబంధించిన

-మిగతా2లో

## తులం బంగారం లేటయ్యింది



- ప్రతీ హామీనీ తప్పకుండా నెరవేరుస్తాం
- వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇళ్లు
- నియోజవర్గానికి 3500 కేటాయింపు
- అర్హులందరికీ అందేలా చూస్తాం
- చిత్తశుద్ధితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది
- స్పష్టం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 2లో..



## సీఎం గారు ఇదేం పాలన?

- వేతనాలు తగ్గించడమేంది?
- ఉద్యోగులకు డీఏలు ఇవ్వరు
- ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచరా?
- డ్రైవర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లకు 25 శాతానికిపైగా వేతనాలు తగ్గించడం దుర్మార్గం?
- ఔట్ సోర్సింగ్ సిబ్బందికి తక్షణం వేతనాలను పెంచండి
- సీఎం రేవంత్‌ను కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్?

అక్షర విజేత, హైదరాబాద్:

రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. పట్టణాల పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, కరోనా మహమ్మారి కాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి అందించిన సేవలు మరువలేనివని, అలాంటి కార్మికులకు వేతనాలు తగ్గిస్తూ జీవో జారీ చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆనాటి నుండి నేటి వరకు వేతనాలు పెంచాలని కోరుతున్నా పట్టించుకోకుండా, మున్సిపల్ డ్రైవర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లకు చెల్లిస్తున్న వేతనాలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. బీజేపీ పక్షాన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రతి ఏటా పెరిగే నిత్యావసర ధరలు, ఇతర ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల జీత భత్యాలను పెంచడం పరిపాటని పేర్కొన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు

-మిగతా2లో

## తెలంగాణకు రక్షణ కవచం

# బీఆర్ఎస్ పార్టీ

- రజతోత్సవ వేడుకల్లో అందరూ పాల్గొనాలని కెసిఆర్ పిలుపు
- తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించేలా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు.
- వరంగల్ లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కంకణ బద్ధులమై మరింతగా పోరాడుదాం.
- బీఆర్ఎస్ తెలంగాణ సమాజ రాజకీయ అస్తిత్వ పార్టీ.
- తెలంగాణ ప్రజల గుండెల్లో నెలవైన తెలంగాణ పార్టీ.
- రజతోత్సవ వేడుకల్లో తెలంగాణ సమాజమంతా భాగస్వాములే



అక్షర విజేత గజ్వేల్ :

తెలంగాణ సమాజం గర్వించేలా వేడుకలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మొదటినుండి కాపాడుకుంటూ వస్తున్న బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ సమాజానికి రాజకీయ రక్షణను, పాలనా పరిరక్షణను అందించగలదని, ఈ విషయం గత పద్నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ద్వారా మరోసారి స్పష్టమైందని, అందుకు తెలంగాణ సమాజంలో రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి అనిశ్చితే నిదర్శనమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘాటించారు.

-మిగతా2లో





## తెలంగాణలో 21 మంది ఐపిఎస్ అధికారులు బదిలీలు

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణలో నేడు 21 మంది ఐపిఎస్ అధికారులు బదిలీ అయ్యారు.. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో అడిషనల్ డిజితో పాటు ఇద్దరు ఐజిపిలు, ఇద్దరు డిఐజిలు ఉన్నారు.. ఇక కరీంనగర్ సిపిగా గౌస్ ఆలం నియమితులయ్యారు.

## ఆకాశంలో పేలిపోయిన ఎలన్ మస్క్ స్టార్ షిప్ రాకెట్..!



అక్షర విజేత, హైదరాబాద్:

ఎలన్ మస్క్ స్టార్ షిప్ రాకెట్ పేలిపోయింది. డమ్మీ స్టార్ లింక్ శాటిలైట్స్ తో భూకక్ష్యలోకి వెళ్లాల్సిన సమయంలో భారీ రాకెట్ ఒక్కసారిగా పేలింది. దీంతో అమెరికాలోని ఫ్లోరిడా, బహామాస్ దీవుల్లో శకలాలు పడిపోయాయి. రాకెట్ ఫెయిల్యూర్ పై దర్యాప్తు చేస్తున్నట్లు స్పేస్ ఎక్స్ ప్రకటన చేసింది. ఇక అమెరికాలోని ఫ్లోరిడా, బహామాస్ దీవుల్లో శకలాలు పడిపోయిన వీడియో వైరల్‌గా మారింది. సాంకేతిక సమస్యల కారణంగానే ఎలన్ మస్క్ స్టార్ షిప్ రాకెట్ పేలిపోయిందని నిపుణులు చెబుతున్నారు. అయితే.. కాస్త అజాగ్రత్తగా ఉంటే.. స్టార్ షిప్ రాకెట్ పేలి జనాలపై పడితే.. పెను ప్రమాదమే జరిగేది.

# సీఎం గారు ఇదేం పాలన?

పెంచకపోగా ఉన్న వేతనాల్లో భారీగా కోత విధించడం ఎంత వరకు సమంజసం ప్రశ్నించారు.

**రూ.22000 నుంచి రూ.16600 తగ్గింపు**

ఇప్పటి వరకు శానిటరీ ఇన్ స్పెక్టర్లకు నెల వేతనం రూ.22 వేలు చెల్లిస్తుండగా, ఆ వేతనాన్ని రూ.16,600లకు తగ్గించారని కేంద్ర మంత్రి అన్నారు. డ్రైవర్లకు సైతం ఇదే విధంగా కోత విధించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో 30 వేల 955 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని, 2021 జూన్ 11న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ 30 శాతం మేరకు వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారని, నాటి నుండి నేటి వరకు అంటే గత నాలుగేళ్లుగా వేతనాల పెంపు ఊసే లేదని పేర్కొన్నారు. పైగా దాదాపు మూడు వేల మంది శానిటరీ ఇన్ స్పెక్టర్లు, డ్రైవర్ల వేతనాల్లో ఏకంగా 25 శాతానికిపైగా కోత విధించడం కాంగ్రెస్ ప్రభుత్వ మతిలేని చర్యగా భావిస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి అందుకు భిన్నంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

**ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్**

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఐదు డీఏలు పెండింగ్ లో ఉన్నప్పటికీ వాటిని చెల్లించడం లేదని బండి సంజయ్ అన్నారు. జీపీఎఫ్ లో దాచుకున్న సొమ్మును కూడా డ్రా చేసుకోకుండా ఇబ్బంది పెడుతున్నానపి. ఆఖరికి రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వకుండా తిప్పుతున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పినా తీరు మారకపోవడం బాధాకరమన్నారు. మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటరీ ఇన్ స్పెక్టర్లు, డ్రైవర్ల వేతనాల్లో భారీగా కోత విధించడాన్ని చూస్తుంటే ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిపట్ల కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేక భావం అర్ధమవుతోందన్నారు.

# రేపు అన్ని పార్టీల ఎంపీల సమావేశం

వివిధ సమస్యలపై చర్చించనున్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలపై ఎంపీలు రాష్ట్రం పక్షాన పార్లమెంట్‌లో, కేంద్ర ప్రభుత్వం వద్ద మాట్లాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఎంపీలందరిని శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్వయంగా ఫోన్ చేసి సమావేశానికి ఆహ్వానించారు.

# తులం బంగారం లేటయ్యింది

తులం బంగారం ఇవ్వడం లేట్? అయ్యిందని, అయినా.. ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ.. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని, అయినా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం ఆలస్యమవుతుందని అన్నారు.

**అర్హులందరికీ అందేలా చర్యలు**

ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించినట్లు మంత్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇళ్లు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపాలనలో అర్హులందరికీ ఇళ్లు మంజూరవుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందన్నారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నామన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోందన్నారు. ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# చావా చిత్రాన్ని పిల్లలకు చూపించాలి

**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**



**అక్షర విజేత, గణపురం:**



చావా మూవీ డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకేర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, తల్లిదండ్రులు తప్పకుండా చత్రపతి శంభాజీ మహారాజ్ సినిమా తమ పిల్లలకు చూపించాలని బిజెపి పార్టీ గణపురం మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి శ్రీనివాస సినిమా టాకీస్ లో చావా చిత్రాన్ని ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడారు. దురాక్రమణదారుడైన ఔరంగాజేబు మన మరాఠా యోధుడు శంబాజీ మహారాజును స్వరాజ్య పోరాటంలో ఏ విధంగా చిత్రహింసలు పెట్టి చంపాడో అదేవిధంగా స్వాతంత్రం వచ్చిన 60 ఏళ్లలో ఎంతోమంది వీరుల చరిత్రను దాచిపెట్టి దురాక్రమనదారులైనఔరంగాజేబు,మహమ్మద్ బిన్ తుగ్లక్, అక్బర్, బాబర్, షాజహాన్ లాంటి వారి చరిత్రను పాఠ్యపుస్తకాలలొ చేర్చి కాంగ్రెస్ పార్టీ మన పోరాట యోధుల చరిత్రను దాచి పెట్టిందన్నారు. కాంగ్రెస్ మనదేశమొట్టమొదటి విద్యా శాఖ మంత్రిని అరబ్ దేశాల నుండి తీసుకొచ్చి మన వీరుల చరిత్రపుటల్లో లేకుండా చేసింది దయచేసి స్కూల్ యాజమాన్యాలు,తల్లిదండ్రులు మీ పిల్లలకు ఈ సినిమాను చూపించి హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ చేసిన పోరాటం పిల్లలకు తెలిసేలా చేయాలని కోరారు.

# తెలంగాణకు రక్షణ కవచం బీఆర్ఎస్ పార్టీ



బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ తేదీకి 25 ఏండ్లు కావొస్తున్న నేపథ్యంలో నిర్వహించే రజతోత్సవ వేడుకల్లో భాగంగా.. వరంగల్ జిల్లాలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈమేరకు వరంగల్ సమీపంలో విశాలమైన అనువైన ప్రదేశాలను పరిశీలించి త్వరలో సభా వేదిక స్థలాన్ని నిర్ణయించనున్నట్టు కేసీఆర్ తెలిపారు. ఈ మేరకు ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం నాడు జరిగిన కీలక సమావేశంలో ఇందుకు సంబంధించి సుధీర్ఘ చర్చ జరిగింది. ఈ సంధర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పాటు పోరాటాలు నడిపి ఎన్నో త్యాగాలతో తెలంగాణను సాధించుకున్నామని, అనంతరం పదేండ్ల పాటు ఎంతో అప్రమత్తతో స్వరాష్ట్రంలో పాలనను దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నామని, అంతటి గొప్ప ప్రగతిని సాధించిన తెలంగాణ సమాజం ఇవ్వాళ కష్టాల్లో వుందన్నారు.

ఇటువంటి సందర్భంలో నిర్వహించుకుంటున్న రజతోత్సవ వేడుకలు, కేవలం బీఆర్ఎస్ పార్టీకే పరిమితం కాదని యావత్ తెలంగాణ సమాజానికి అందులో భాగస్వామ్యం వుందని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ అస్థిత్వ పార్టీ. ఇది తెలంగాణ ప్రజల పార్టీ.. ప్రజలు బీఆర్ఎస్ ను తెలంగాణ పార్టీగా తమ సొంత ఇంటి పార్టీగా భావిస్తారు. ప్రజలు ఇవ్వాళ అనేక కష్టాల్లో వున్నారు. వారి రక్షణ బీఆర్ఎస్ పార్టీనే అని నమ్ముతున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ ఆశపెట్టిన గ్యారెంటీలను



వాగ్దానాలను నమ్మిన ప్రజలు ఇవ్వాళ రాష్ట్ర ప్రభుత్వ నిజ స్వరూపాన్ని తెలుసుకున్నారని, ఇక ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని సమావేశంలో ఆశాభావం వ్యక్తమైంది.

కాగా.. బహిరంగ సభ సన్నాహక సమావేశాలను నియోజక వర్గాల వారీగా నిర్వహించాలని అందుకు త్వరలో కమిటీలను వేయనున్నట్టు కేసీఆర్ తెలిపారు. వరంగల్ బహిరంగ సభ అనంతరం.. పార్టీనీ గ్రామ స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు సంస్థాగతంగా పటిష్ట పరిచి, ఆ దిశగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ తర్వాత నూతన కమిటీల బాధ్యులతో ప్రతినిధుల సభను ఏర్పాటు చేయనున్నట్టు అధినేత తెలిపారు. పార్టీలో యువత, మహిళా భాగస్వామ్యం పెంచాలని నిర్ణయం తీసుకున్నారు.

రాష్ట్రంతో పాటు, దేశంలో నడుస్తున్న వర్తమాన రాజకీయ పరిస్థితులపై అందుకనుగుణంగా పార్టీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన వ్యూహాలు అమలుచేయాల్సిన రాజకీయ ఎత్తుగడలపై లోతైన చర్చ జరిగింది. గత ఒడిదుడుకులను అనుభవాలను పరిగణలోకి తీసుకుని వాటిని విశ్లేషిస్తూ, వర్తమానానికి అన్వయించుకుంటూ భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా కార్యాచరణను అమలుపరచాలని సమావేశంలో నిర్ణయించారు.

కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వమున్నా కూడా, తెలంగాణ సమాజానికి మొదటినుంచి అవి వ్యతిరేకంగానే పని చేస్తున్నాయని సమావేశంలో ఆవేదన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని పటిష్టం చేసుకొని దేశ రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల పట్ల నిత్యం అప్రమత్తతతో వుండాలని సమావేశం భావించింది. తెలంగాణ ఇంటి పార్టీ ప్రాతినిధ్యం పార్లమెంటులో లేకపోవడం వలన తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లుతుందని అంశంపై చర్చ జరిగింది. ఇదే విషయాన్ని ప్రజలకు మరింతగా అర్థం చేయించి పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ప్రాతినిథ్యం వుండి రాష్ట్ర హక్కులను కాపాడుకునే దిశగా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.

కాగా పలు అంశాలపై చర్చ సందర్భంగా అధినేత కేసీఆర్ అందరి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న నేతలు వారి వారి అభిప్రాయాలను అధినేత ముందుంచారు. దాదాపు ఎనిమిది గంటల పాటు సాగిన సుధీర్ఘ చర్చలో.. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల వైఖరులను తిప్పి కొడుతూ తెలంగాణ సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ అధ్యక్షతన సాగిన సమావేశం నిర్ణయించింది.

# జననం నీవే.. గమనం నీవే...



**మొదటిపేజీ తరువాయి...**

ఆనుక్షణం తాను ఎదుగుతూ ఒదిగిపోతూ అప్యాయత అనురాగాలను పంచుతూ తనకంటూ ఓ కుటుంబాన్ని ఏర్పరచుకుని సంసార సాగరంలో సంపూర్ణ మహిళగా తన జన్మకు సార్ధకతను చాటు కుంటుంది. దేవుడు చేసిన ప్రపంచంలో మహిళ ఓ అద్భుత సృష్టి. అందుకే సనాతన ధర్మంలో సంపూర్ణ మహిళ గురించి కవులు కార్యేషదాసి, కరణేషు మంత్రి.. భోజ్యేషు మాత.. అంటూ గొప్పగా కీర్తించారు. కవులు రచయితలు ఎన్నో పాటలు పాడి రచనలు చేశారు. మహిళల గొప్పతనాన్ని ఔదరా న్ని వివరిస్తూ చెప్పారు. మహిళ లేకుంటే ఈ మానవాళికి మనుగడే లేదని చెప్పాలి. దేశం, రాజ్యం, జాతీ, భాష, సాంస్కృతిక బేదాభావాలకు తావు లేకుండా మహి ళలందరు జరుపుకునే ఉత్సవమే అంతర్జాతీయ మహిళ దినోత్సవం...

**మహిళ దినోత్సవ ఏర్పాటు..**

పురుషుడి జీవితంలో మహిళ పాత్ర మరువలేనిది. ఆమె చేయూత అనిర్వచనీయం . మహిళలకు ప్రత్యేక గుర్తింపు నివ్వాలని మహిళ దినోత్సవాన్ని నిర్వహించి వారి త్యాగాలను కీర్తించడం సాగుతుంది. అమెరికా సామ్యవాద పార్టీ 1908

## నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవం

చార్మి 8 న నిర్వహించారు. జర్మన్, ఆస్ట్రియా, డెన్మార్క్, రష్యా, స్విట్జర్లాండ్ దేశాలు వేర్వేరుగా జరుపుకునేవారు. 1914 మార్చి 8న అమెరికాలో జరిగిన ఇంటర్నేషనల్ డీప్ ఆర్మెం ట్వర్కర్స్ ఆఫ్ యూనియన్ సమ్మె జరిగిన రోజునే మహిళ దినో త్సవాన్ని జరుపుకోవాలని నిర్ణ యించారు. చరిత్రలో మహిళలు జరిపిన పోరా టాలు, ఉద్యమాలను గుర్తించిన ఐక్యరాజ్య సమి తి 1996 మార్చి 8న అధికారికంగా అంతర్జా తీయ మహిళ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించింది. అప్పటి నుంచి ఆయా దేశాల్లో మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ మహిళా లోకాన్ని గౌరవంగా కీర్తిస్తున్నాయి.

**మహిళ దినోత్సవ ప్రాముఖ్యత..**

ఆర్ధిక సామాజిక, రాజకీయాల్లో మహిళలకు ప్రాధన్యత కల్పించడంతో పాటు గుర్తింపు, గౌరవం, ప్రేమను పంచే దినోత్సవంగా జరుపుకోవాలని తొలినాళ్లలో నిర్ణయించారు. ఈ మేరకు సాధరణ ఉత్సవంగా ప్రారంభమై మహిళ దినోత్సవము సామ్యవాద రాజకీయ ఘటనగా రూపు మార్చుకొని రాను రాను ప్రపంచంలో ఆయా సంస్కృతిలో మహిళ దినోత్సవం మిళితమై పోయింది.

భారతదేశంలో మహిళ కార్మికులను సంఘటితం చేసేందుకు కార్మికోద్యమం పెద్ద ఎత్తున చేపట్టారు. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన నాటి నుండి భారత దేశంలో కూడా అధికారికంగా మహిళ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారు.

**శాస్త్ర సాంకేతికతలో నారీ ముందడుగు..**

భారతదేశ అభివృద్ధిలో విజ్ఞానం (సైన్స్), సాంకేతికత (టెక్నాలజీ) కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు కూడా విశేష కృషి చేస్తు న్నారు. అయినప్పటికీ, భారతీయ మహిళలు వివిధ సవాళ్లను ఎదుర్కొంటూనే తమ ప్రతిభను నిరూపించుకుంటు న్నారు. భారతదేశంలో అనేక శా.వేత్త మహిళలు తమ పరిశోధనల ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. సి.వి. రమన్, ఏ.పి.జె. అబ్దుల్ కలాం, హోమీ భాభా వంటి శా.వేత్తలతో పాటు టెస్సీ థామస్, కాళ్పనా చావ్లా, సునీతా విలియమ్స్, గగన్‌దీప్ కంగ్, ఇంద్రానూయి వంటి మహిళలు కూడా భారత దేశాన్ని గర్వించేటట్టు చేశారు. ఇస్రో లాంటి సంస్థ ల్లో మహిళా శా.వేత్తలు చంద్రయాన్, మంగళ యాన్ ప్రాజెక్టుల విజయాల్లో కీలక పాత్ర పోషించారు.

**సవాళ్లు, పరిష్కార మార్గాలు...**

మహిళలు విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో ముందుకు సాగేందుకు అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. లింగ వివక్ష, విద్యా అవకాశాల లోపం, కుటుంబ భాధ్యతలు, వృత్తి జీవితంలో సమతుల్యత కల్పించుకోవాల్సిన అవసరం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, మహిళలు వాటిని అధిగమిస్తూ విజయం సాధిస్తున్నారు. ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలు మహిళలకు ప్రత్యేక స్కాలర్షిప్లు, మెంటోర్‌షిప్ ప్రోగ్రాములు, ఉపకారవేతనాలు అందించడం ద్వారా వారి ప్రగతిని వేగవంతం చేయాలి.

# జనరిక్ మెడికల్ స్టోర్‌ను సందర్శించిన ఎంపీ రఘునందన్ రావు





**అక్షర విజేత గజ్వేల్ :**

దేశ చరిత్రలో బీసీ సామాజిక వర్గాన్ని సముచితంగా గౌరవించుకున్నా ఏకైక పార్టీ బీజేపీ అనీ, ఎమ్మెల్సీ కవితకు చిత్తశుద్ధి ఉంటే, మీ నాయనా కేసీఆర్ తో మాట్లాడి బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ కి ఇవ్వాలని సూచించారు. ఆమె వాక్యాలు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయని ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ప్రధాన మంత్రి భారతీయ జన ఔషదీ దివాన్(జనరిక్ మెడికల్ స్టోర్) కేంద్రాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ కేసీఆర్ అగ్రకులం కాబట్టి శాసనసభలో పార్టీ ప్రతిపక్ష నేత హోదాను బీసీ ఇవ్వాలని అలాగే, శాసనమండలిలో ప్రతిపక్ష నేత అవసరం ఉందని ఆ పదవిని బీసీ వర్గానికి ఇవ్వాలని అన్నారు. తెలంగాణలో పెద్ద సామాజిక బీసీ వర్గానికి చెందిన ఈటెల రాజేందర్ మంత్రి పదవిని గతంలో మధ్యలోనే తొలిగించారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబంలో అందరికి పదవులు కావాలి కానీ, బీసీలకు పదవులు ఎప్పుడిస్తారని కవితను మీడియా ముఖంగా సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం రోజు కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో జరుగున్న చర్చలో పై విషయాలను ప్రస్తావించాలని ఆమెను కోరారు. ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి భాజపాకు ప్రజలు అవకాశం ఇస్తే ఆ ఉన్నత స్థానానికి ఒక మహిళకు గౌరవించుకున్నామని తెలిపారు. గతంలో అయిదు సంవత్సరాలు ప్రజలు అవకాశం ఇస్తే ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వని నీచ చరిత్ర బిఆర్ ఎస్ పార్టీదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనరిక్ మెడిసిన్ ని గిట్టను వారు బద్నాం చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఈ జనరిక్ మెడిసిన్ ని వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**
**తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం**
**మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి**



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం యూసఫ్ ఖాన్ పల్లి గంగాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.యూసఫ్ ఖాన్ పల్లి గంగాపూర్ గ్రామానికి చెందిన అబ్బసాని మల్లవ్వ కు 24000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధినుండి విడుదలైన చెక్కును తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదిఅని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్,ఉపసర్పంచ్ జగదీష్ నాయకులు బాలరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

మహిళా దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ పట్టణ ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీష్ రావు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఏబీవీపీ వికారాబాద్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వివిధ హోదాలో స్త్రీ మాతృమూర్తులను కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపానని ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైతే స్త్రీలకు గౌరవం దొరుకుతుందో ఆ దేశం సుఖ సంతోషాలతో ఉంటుందని, ఎక్కడైతే స్త్రీ దుఃఖంతో బాధపడుతుందో ఆ దేశానికి పురోగతి ఉండదని మన పూర్వీకులు చెప్పారని అన్నారు. స్త్రీలు వంటగదికే పరిమితం కాదని వారు స్వతంత్ర పోరాటంలో కూడా ఎంతో మంది స్వతంత్ర భారతదేశం కోసం ప్రాణాలర్పించారని, మగవారితో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో పోటీపడుతున్నారని, ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సంపత్ ఆనంద్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట గుళ్ళ గణపేశ్వరునికి పట్టు వస్త్రాల బహుకరణ



అక్షర విజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలోనికాకతీయుల కళాక్షేత్రం శ్రీభవానిసహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు గణపురం మండల కేంద్రానికి చెందిన పింగిళి రమేష్ చందర్ రెడ్డి సూర్యమ్మ, దంపతుల కుమారుడు, కోడలు సాదన్ రెడ్డి దీప్తి దంపతులు ఆలయానికి సంవత్సరానికి సరిపడా పట్టు వస్త్రాలను శుక్రవారం బహూకరించారు. గత నాలుగు సంవత్సరాలుగా స్వామివారికి అలంకరించే పట్టు వస్త్రాలను బహుకరిస్తున్నారు. అందులో భాగంగా రూ.16 వేల విలువైన పట్టు వస్త్రాలను ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగాఆలయఅర్చకులుఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి ప్రతి సంవత్సరం పట్టు వస్త్రాలను అందజేస్తున్న పింగిళి రమేష్ చందర్ రెడ్డి సూర్య మ్మ, సాదన్ రెడ్డి దీప్తి దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## అత్యాచార నిందితుడి పై ఎస్సి ,ఎస్టి కేసు నమోదు

అక్షర విజేత రాయికల్:

అత్యాచార నిందితుడి పై ఎస్సీ, ఎస్టీ చట్ట పరిధిలో రాయికల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని రాయికల్ ఎస్సై సుదీర్ రావు తెలిపారు. వివరాల్లో రాయికల్ మండలంలోని వడ్డేలింగాపూర్ గ్రామానికి చెందిన ఆశా కార్యకర్తపై అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చి బాధితురాలు ఫిర్యాదు మేరకు రాయికల్ పట్టణం కేశవనగర్ కు చెందిన మక్కల రాజు, తండ్రి: గంగారాం, వయసు 37 సం: అనే వ్యక్తి పై 07 ఫిబ్రవరి 2025 న నిందితుడిపై రాయికల్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం కేసు నమోదుచేసి దీనిపై సమగ్ర విచారణ జరుపుతున్నామని రాయికల్ ఎస్సై సుదీర్ రావు తెలిపారు.

# మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**బాల్య వివాహాలు చేయరాదు**
**పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా, దృఢంగా ఉండాలి**
**మహిళలకు విద్య ఎంతో అవసరం**
**జిల్లాలో ఏకైక ఊపిరితిత్తుల వైద్య నిపుణులు సుష్మా రెడ్డి**
**డాక్టర్ చంద్ర స్మిత గైనకాలజిస్ట్, డాక్టర్ సుష్మా రెడ్డి ఊపిరితిత్తుల వైద్య నిపుణులు**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని డాక్టర్ చంద్ర స్మిత గైనకాలజిస్ట్, డాక్టర్ సుష్మా రెడ్డి ఊపిరితిత్తుల వైద్య నిపుణులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం డాక్టర్ చంద్ర స్మిత, డాక్టర్ సుష్మా రెడ్డి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. డాక్టర్ చంద్ర స్మిత మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయరాదని, 22 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్యలో అమ్మాయిలకు వివాహం చేయాలని అన్నారు. బాల్యవివాహాలు చేయడం వలన అమ్మాయిలకు అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. 12 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు అమ్మాయిలకు రక్తస్రావం ఎక్కువగా ఉంటుందని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. ఊపిరితిత్తుల వైద్యనిపుణులు సుష్మా రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు విద్యతో పాటు ఉద్యోగం అవసరమని అన్నారు. వికారాబాద్ జిల్లాలో ఏకైక ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ సుష్మా రెడ్డి ఉండడం విశేషం. మహిళలు తమ పిల్లలను మంచి అలవాట్లతో పెంచాలని సూచించారు. మహిళలు బలమైన ఆహారం తీసుకోవాలని, మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మహిళలు బలమైన ఆహారం తీసుకోవడంతో పాటు వ్యాయామం చేయడం చాలా అవసరమని అన్నారు.ప్రతి ఒక్కరూ మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని, పండ్లు, ఆకుకూరలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని అన్నారు. సమాజంలో మగవారితో సమానంగా ఆడవారు తమ అవకాశాలను ఉపయోగించుకోవాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు.

# మహిళలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలి

**ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని,**
**అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల**





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

మహిళలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో టీజీఓ జిల్లా కమిటీ, మహిళా, శిశు, దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశానికి ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ,మహిళలు సమాజం పట్ల అవగాహనతోపాటు తమ హక్కులపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు విద్యను అభ్యసించడంతోపాటు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. సామాజిక మాధ్యమాల వల్ల మంచి చెడులను గ్రహిస్తూ సమాజంలో తోటి వారిని, కుటుంబాలలో మంచి మార్పులు తీసుకొచ్చే విధంగా మెసలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా చిన్ననాటి నుండి అమ్మాయిలను ప్రోత్సహించాలని ఆమె హితవు పలికారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, నా జీవితంలో మొదటి గురువు తన తల్లి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన విధంగా సమాజంలో అసమానతలకు గురికాకుండా, మహిళలను సమాన దృష్టితో చూడాలని కలెక్టర్ తెలిపారు. మగవారి విజయం వెనక మహిళల సహకారం తప్పక ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంలో మహిళా ఉద్యోగులు తమకు అప్పజెప్పిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారి విధిపట్ల ఉన్న అంకితభావానికి గర్విస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు.జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి, వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన వారిలో కలెక్టర్ సిసి నరేందర్, డిపిఆర్ఓ సిబ్బంది సతీష్ కుమార్ లతో పాటుగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.బొమ్మారాస్ పేట్ ఆశ్రమ పాఠశాల మహిళల ఉపాధ్యాయులు చేసిన బంజార నృత్యం, భరత నాట్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. మహిళా దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వెంకటేష్, డిపిఓ జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా క్రీడాకారులకు, కలెక్టరేట్, మున్సిపల్, రెవెన్యూ, విద్య, వైద్య, పోలీస్ మహిళా సిబ్బంది, అంగన్వాడి, మహిళా సంఘాల సభ్యులకు బహుమతులను అంద జేశారు. కలెక్టరేట్ లో నిర్వహించిన రంగోలి, మ్యూజికల్ చైర్, చెస్ పోటీలో పాల్గొన్న

విజేతలకు బహుమతులు, రక్తదానం చేసిన సిబ్బందికి అతిధుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.




## గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలి

అక్షర విజేత గరిడేపల్లి



సిఐటియుపంచాయతీ కార్మికులకి గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకైన ప్రకటన చేయటం తో కార్మికుల కుటుంబాల్లో ఆనందాలు జరుపుకున్నారని సిఐటియు జిల్లా నాయకులు అన్నారు జనవరి ఒకటో తారీకు నుండి ప్రతినెలా కార్మికుల వేతనాలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ఆ హామీ ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని యాకూబ్ అన్నారు గత మూడు నెలలుగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు లోనైనా కార్మికుల వేతనాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఇప్పటికైనా సమస్య పరిష్కారం చేయాలని అన్నారు ఎస్టీవోలులో నిలిచిపోయిన కార్మికుల వేతనాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు పంచాయతీ కార్మికులు ఏదైనా ప్రమాదంలో చనిపోతే వారికి ఎక్స్గ్రేషియా 10 లక్షలు ఇవ్వాలని కుటుంబాలు ఒకరికి అర్హులైతే ఉద్యోగం ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు 51 జీవోలు రద్దుచేసి కార్మికులను అందర్నీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిట్ట సైదులు మరియమ్మ బి వెంకటరెడ్డి పి దామోదర్ రాజు మరియమ్మ చారి సిద్దయ్య

# నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు.

శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహశీల్దార్ కిషన్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే దఫాలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.

భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252 లో 24 మంది రైతులు 32 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 6.44 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు.

# కోనారెడ్డి చెరువుని సర్వనాశనం చేసిందే బిఆర్ఎస్

**కబ్జాలపై చర్యలు తీసుకోకుండా ఆపిందెవరు?**
**ఉన్నమాట మాట్లాడ్డానికి వార్డు సభ్యులుగా గెలవాలా..?**
**ఎవరి స్థాయి ఏంటో వర్ధన్నపేట ప్రజలందరికి తెలుసు**
**రైతుల రక్తం తాగిన వారే ప్రేమ ఒలకబోయడం విడ్డూరం**
**భూ దందాలు చేసిన అక్రమార్కుల ఆరోపణలు సిగ్గు చేటు**
**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,**
**యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



**అక్షర విజేత వర్ధన్నపేట**

:గత పాలకుల అక్రమాలు,అన్యాయాలు ప్రజలకు చెప్పడానికి పదవులే కావాలనే సిద్ధాంతం బిఆర్ఎస్‌లో ఉందేమోగాని నిత్యం ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీలో లేదనే విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేర అడ్డగోలు అక్రమాలు చేసిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీపై,పార్టీ నేతలపై చిల్లర మాటలు మాట్లాడడం సిగ్గు చేటన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేటతో పాటు చుట్టు పక్క గ్రామాలకు జీవనాధారమైన కోనారెడ్డి చెరువును అక్షయపాత్రగా మార్చుకుని ప్రతి ఏడు కోట్ల రూపాయల కేటాయింపులు చేసి అభివృద్ధి పేర అడ్డగోలు పనులు చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు.మండలంలో ఆకేరు వాగుతో పాటు ఇతర ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు నిర్మించినట్లు గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకుడు వర్ధన్నపేట ఆకేరు వాగు వద్ద నిర్మించిన చెక్ డ్యాంను సరైన ప్రణాళికతో నిర్మించకపోవడం వలన ప్రతిసారి చెక్ డ్యాం పక్కన కోతకు గురౌతున్న పరిస్థితి బిఆర్ఎస్ నేతలకు కళ్లకు కనిపించడం లేదా....? అని విమర్శించారు.దాంతో పాటు బ్రిడ్జీలు నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు దమ్ముంటే ల్యాబర్తి గ్రామంలో ప్రారంభించిన బ్రిడ్జి పనులు ఒక్కసారి వెళ్లి చూసి రావాలని అన్నారు.

కోనాపురం చెరువు కబ్జా చేసిన వారే మాట్లాడుతున్నారని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా ఆ కబ్జాదారులపై చర్యలెందుకు తీసుకోలేకపోయారో ప్రజలు సమాధానం చెప్పాలని సవాల్ చేశారు.కోనారెడ్డి చెరువును సర్వనాశనం చేసి కట్ట తెగేలా చేసి రైతుల మీద ప్రేమ ఒలకబోసే ముందు కోనారెడ్డి చెరువు తెగి వందల ఎకరాల్లో పంటను కోల్పవడమే కాకుండా ఇసుక మేటలు పెట్టి వ్యవసాయానికి పనికి రాకుండా తయారైన భూములకు సంబంధించిన రైతులను ఏ మాత్రం ఆదుకున్నారో దమ్ముంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు.ధరణి పేర వేలాది ఎకరాల భూములను మాయం చేసి ఎస్సీ, ఎస్టీ ప్రజల భూములను అభివృద్ధి పేర లాక్కుని బీదల కడుపు కొట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకుల వద్ద చెంచాలుగా చెలామణి అయ్యే నేతలు అధికారం కోల్పోయే సరికి రైతుల పాట పాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోషాల వెంకన్న గౌడ్,వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి పర్యటన






**అక్షర విజేత సిద్ధిపేట**




ఆక్కన్నపేట మండల కేంద్రంలోని రైతూ వేదికలో పార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడానికి పైలెట్ ప్రాజెక్టు గా ఎంచుకున్న ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సిఈఓ మరియు డైరెక్టర్లు మరియు అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వచించారు. ఎఫ్ బి ఓ లను వ్యాపార లావాదేవీలు, బలోపేతం చేయడానికి సూచనలు, మార్కెట్ సౌకర్యాలను అందించడం కోసం క్రీషి కల్ప ఫౌండేషన్ వాళ్ళ పనితీరును అడుగుతూ వారు నిర్ణీత వ్యవధి లోపు మార్కెట్ సౌకర్యాలను పూర్తి స్థాయిలో నేర్చుకుని స్వతహాగా చేయగలగాలి. స్థానికంగా ఏం పంటలు పండిస్తున్నారనే విషయాలను తెలుసుకుని రాష్ట్రం లొ వివిధ మార్కెట్ లొ ధరలను గూర్చి మరియు అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులకు గుర్తించి మనం ఎలాంటివి పంటలను ఎగుమతి చేయడం లాంటి విషయ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలి. ప్రసిద్ధ ఎఫ్ బీ ఓ అందరికీ ఒక రోల్ మోడల్ గా నిలవాలి. స్టార్ట్ అప్ కంపెనీలు అందుబాటులోకి ఉన్నవాటిని స్థానిక అవసరాల మేరకు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్క డైరెక్టర్ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలి. అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు ఏది పెడితే బాగుంటదో అన్వేషణ చేయాలని సూచించారు. ఆక్కనపేట మండలంలోని అంతకపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలోపరిశీలించారు. పాఠశాలలో నిర్మాణ్ సంస్థ వాళ్ళ సౌజన్యంతో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న కంప్యూటర్ ల్యాబ్ పనులను పరిశీలించారు. ల్యాబ్ పనులు దాదాపు పూర్తిగా వచ్చాయని 21 కంప్యూటర్లు పాఠశాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నందున వచ్చే ఏడాది అధిక సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందానికి తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న పలు సౌకర్యాలను తెలుపుతూ ఆయా తల్లిదండ్రులను ప్రేరేపించి ముఖ్యంగా ఈ పాఠశాలలో కాకుండా వేరే ఒక పాఠశాలలో పిల్లలు పంపించేందుకు గల కారణాలను వారి నుండి రాబట్టాలని తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు కాసేపు ముచ్చటించారు అతి త్వరలో బోర్డు ఎగ్జామ్ ఉన్నందున ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని తెలిపారు. ఒత్తిడి గురికాకుండా ఉండాలంటే చదివిన సబ్జెక్ట్ క్షుణ్ణంగా ఏకాగ్రతతో చదవాలని పై స్థాయిలో వెళ్ళడానికి 10వ తరగతి ఒక పునాది లాంటిదని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది మీకు ఈ పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి విధంగా చదవాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు. హుస్నాబాద్ ఐఓసీలో హుస్నాబాద్,కోహెడ మండలాల్లో రంగనాయక సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ల యొక్క కాలువల భూసేకరణ నేషనల్ హైవే పనులు ఆగిన చోట భూసేకరణ, హుస్నాబాద్ లో నిర్మించబోతున్న పలు ప్రభుత్వ భవనాల భూసేకరణ గురించి ఆర్డీవో రామ్మూర్తి మరియు తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలని తెలిపారు.

## నారీ.. సాంస్కృతిక భేరి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో డప్పుల మోత మోగించిన సతీష్ డప్పు కళా బృందం



**అక్షర విజేత గరిడేపల్లి**

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా పెన్షనర్ల ఫోరం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన సతీష్ మహిళా డప్పు బృందం డప్పుల దరువుల విన్యాసాలతో కార్యకమాన్ని ఊర్రుతలు ఊగించారు. డప్పు కళా బృందం సభ్యులను ఫోరం అధ్యక్షురాలు ఉమాదేవి, తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ నేరెళ్ల శారదా, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డా,, జి వి వెన్నెల గద్దర్ పలువురు అభినందించారు.ఇట్టి అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా,, మామిడి హరికృష్ణ కీ బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. బృందం సభ్యులు అమరవరపు సతీష్, కల్పనా, స్వరూప, నాగమణి, సుజాత, సంధ్య, అనురాధ, వీరమ్మ, ధనమ్మ,వీరబాబు, శోభన్,సంధ్య, రమణ, వెంకటమ్మ, గంగ, చంద్రకళ, సంజయ్, జంపన్న, తదితరులు పాల్గొన్నారు




## కల్మలచెరువు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరము..

**కీ,,శే,,కుక్కునూరు శంకరయ్య - జానకమ్మ గార్ల జ్ఞాపకార్థం**



**అక్షర విజేత గరిడేపల్లి**

సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ వారిచే, కల్మలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో... ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించబడినది. ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు దాదాపు 120 మందిని పరీక్షించి, అవసరమైన కంటి అద్దాలు అందజేసి, కంటి ఆపరేషన్ కొరకు 30 మందిని సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి వెహికల్ లో తీసుకెళ్లినారు.ఈ కార్యక్రమంలో.. లయన్స్ క్లబ్ వైద్య సిబ్బంది మరియు కల్మలచెరువు మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు జమ్ము మగత నాయక్, సైదిరెడ్డి మరియు గ్రామస్తులు కుక్కునూరు గోవర్ధన్, బచ్చలకూరి నాగశేఖర్, బచ్చలకూరి శ్రీను, అనంత కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి మండలంలోని చిట్యాలపల్లి, భూపాలపట్నం గ్రామాలకు చెందిన కొండపర్తి అరుణ్ కుమార్, నాంపెల్లి అలేఖ్యలు రెండు రోజుల క్రితం కరీంనగర్ లో ఆత్మహత్య చేసుకోగా కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల చొప్పదండిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాగంపేట వాసి వొడ్నాల రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరువు ఎమ్మెల్యేను పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలి

**కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**
**నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే సస్పెండ్ చేయాలని నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్ నవాబ్ పెట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి, వెంకట్ లతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీనేపల్లి శివ ప్రసాద్ మాట్లాడుతూ, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీపై అనవసర ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని ఘాటుగా స్పందించారు. పార్టీలో కొనసాగడం ఇష్టం లేకపోతే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై అనవసర ఆరోపణలు చేసిన వారికి పట్టిన గతే పటాన్ చెరువు ఎమ్మెల్యేకు పడుతుందని అన్నారు.

# వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సమీక్ష సమావేశం





**అక్షర విజేత సిద్ధిపేట**

జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు హీట్ రిలేటెడ్ ఇళ్ళనేస్ ఎండ తీవ్రతతో వచ్చే ఆరోగ్య సమస్యల పైన జిల్లాల అధికారుల సమన్వయ సమావేశాన్ని ,జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ తో కలిసి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు ప్రస్తుతం ఎండలు వీస్తున్న సమయంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా,ముందస్తుగా ప్రజలుతీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. వడదెబ్బ ఎలా వస్తుంది.తీవ్రమైన ఎండ,వడ గాల్పులు వీస్తున్న సమయంలో ప్రయాణం చేసిన, ఎండలో పని చేసిన వడదెబ్బ తగులుతుంది. వడదెబ్బ లక్షణాలు. తీవ్రమైన తలనొప్పి.నాలిక ఎండిపోవడం.నాడీ వేగంగా కొట్టుకోవడం అధిక దాహం. శరీరంలో నీరు కోల్పోవడం ,వాంతులు విరోచనాలు.పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మార్క స్థితి.ప్రథమ చికిత్స వడదెబ్బకు గురైన వ్యక్తిని నీడ ప్రదేశానికి చేర్చాలి. శరీరాన్ని చల్లటి నీటిలో ముంచిన గుడ్డతో శరీరం తుడవాలి. వడదెబ్బకు గురి అయిన వ్యక్తికి మజ్జిగ, నిమ్మరసం,కొబ్బరి నీళ్ళు, లేదా ఓ ఆర్ ఎస్ ద్రావం లేదా ఉప్పు పంచదార తో కలిపిన నీటిని త్రాగించాలి. ప్రథమ చికిత్స చేసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి పల్లె,బస్తి దవాఖాన, లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలి.తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయట తిరగకుండా ఉండడము, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నప్పుడు బయటకు వెళ్లినప్పుడు తలకు టోపీ, గొడుగు, రుమాల్ సహాయం తీసుకోవాలి.తప్పనిసరి పరిస్థితిలో ప్రయాణం చేసినప్పుడు మజ్జిగ ,నిమ్మరసం, ఓఆర్ఎస్ వెంట తీసుకువెళ్లాలి. ముఖ్యం గా పిల్లలు ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయటకు వెళ్లడం, గాని ఆడుకోవడం గానీ చేయకుండా ఉండాలి, పిల్లలు నీడ ప్రదేశంలో ఆడుకోవడం మంచిది.ఆరు నెలలోపు శిశువులకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలి. సాధ్యమైనంత వరకు కాటన్ దుస్తులు ధరించడం మంచిది. నీరు మరియు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది. ఇంటిలోనికి వడగాల్పులు, ఎండ తీవ్రత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య సిబ్బందికి తగు సలహాలు సూచనలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. వడదెబ్బ గురి అయిన వ్యక్తినీ ఏమాత్రం ఆలస్యం చేయకుండా చికిత్స అందించాలని, కావలసిన మందులన్నీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పల్లె దాకాల్లో బస్తీ దాకాలో అందుబాటులో ఉంచుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించాలని ఆదేశించారు.వడదెబ్బకు సంబంధించిన మరింత సమాచారం కొరకు, దగ్గరలోని ఆశ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణరావు, డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీనివాస్,డిప్యూటీ,డి ఎం హెచ్ ఓ లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు నోట్. హెల్ప్ లైన్ నెంబర్ 6303696647 అని అన్నారు.

# వీణాదరి ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయినిలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అంతేకాకుండా, మహిళా ఉపాధ్యాయినిలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా, పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను గుర్తించడానికి, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారని అన్నారు, నేడు పురుషులతో సమానంగా మహిళలు ఉద్యోగాల్లో, సామాజిక సేవలో మరియు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు అని అన్నారు అంతేకాకుండా మహిళలు అంతరిక్షంలో కూడా తాను సైతం అంటూ పోటీ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి సన్మానం

**అక్షర విజేత,చొప్పదండి:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని చొప్పదండి ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్ శ్రీకీర్తన హెల్త్ సూపర్వైజర్ శ్రీదేవి హాస్పిటల్ సిబ్బందిని సన్మానం చేసిన సావిత్రి బాయి అవార్డు గ్రహీత కొలిమికుంట తాజా మాజీ సర్పంచ్ రాళ్ళపల్లి సుజాత, తాజా మాజీ కౌన్సిలర్ పేరుమండ్ల మానస ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద ప్రజల కోసం ప్రభుత్వ హాస్పిటల్ లో



ఉచిత వైద్యం అందిస్తుంది.ముఖ్యంగా చొప్పదండి ఎంఎల్ఏ డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తూ పెద ప్రజకు సేవచేయాలని డాక్టర్ సిబ్బందికి సూచనలు చేస్తున్నారు.చొప్పదండి గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ శ్రీ కీర్తన వచ్చిన నుండి ప్రజల కోసం ప్రభుత్వ హాస్పిటల్ అన్నట్లు వైద్యం చేస్తున్నారు.ముఖ్యంగా మండలలోని ప్రజలు 100 మంది వరకు ఓ పి పెసెంట్స్ వస్తున్నారు.గర్భవతులు డెలివరి కోసం వచ్చిన దాదాపు 18మందికి నార్మల్ డెలువరీలు చేసినారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు.చొప్పదండి గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది చేస్తున్న కృషిని గుర్తించి అంతర్జాతీయ మహిళా దోత్సవం సందర్భంగా సన్మానించారు .

# కాపర్ దొంగతనంలో పాల్గొన్న మరొకరి అరెస్టు



**అక్షర విజేత,చొప్పదండి :**

చొప్పదండికి చెందిన బద్దం వెంకట్రెడ్డి అను వ్యక్తి తను నడిపిస్తున్న శ్రీరామ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాపు యొక్క గోదాంలో ఉన్న కాపర్ వైరు దొంగతనం చేసిన కేసులో ఇదివరకే ఇద్దరు దొంగలను అరెస్టు చేసి జైలుకి పంపించడం జరిగింది ఇదే కేసులో %ూా%2 గా ఉన్న రాంటెకే శివప్రసాద్ చొప్పదండి గ్రామం నివాసి అను వ్యక్తి మరి అతని స్నేహితులు గోగులకొండ మహేష్ కడారి అభిషేక్ నువ్వు లు కలిసి దొంగతనం చేసినారు చొప్పదండి పోలీసులు ఇదివరకే మహేష్ అభిషేకులను రిమాండ్ కి పంపించిన విషయం తెలుసుకొని తన దగ్గర దొంగతనం చేసిన కాపర్ వైర్లో 100 కిలోలు అమ్ముకోగా మిగిలిన10 కిలోల కాపర్ వైరు శివప్రసాద్ తన వద్దనే ఉంచుకున్నాడు పోలీసులకు దొరకకూడదని ఉద్దేశంతో 10 కిలోల కాపర్ వైరు తీసుకొని పారిపోతున్న క్రమంలో చొప్పదండి పోలీసులు శివప్రసాద్ను తన ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో అతని వద్ద ఉన్న 10 కిలోల కాపరు వైరు సీజ్ చేస్తూ అతనిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగింది మ్యాజిస్ట్రేట్ అతనికి 14 రోజుల రిమాండ్ విధించింది ఈ కేసు చేదనలో భాగంగా ముగ్గురు నిందితులను పట్టుకొని 60 కిలోల కాపరి వైరు,ఒక సెల్ ఫోన్ సీజ్ చేయడంలో కృషిచేసిన పట్టణ ఎస్ఐ అనూష హెడ్ కానిస్టేబుల్ ల్లు రాజేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి కానిస్టేబుళ్లు అనిల్ శ్రీధర్ ఖలీఫా భార్గవ్ లను కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి అభినందించారు

# పాడిచన్ పల్లి జెడ్పి పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక సమావేశం

**మార్గదర్శకాలను సూచించిన మోటివేషనల్ స్పీకర్ లింగరాజు**




**అక్షరవిజేత,పాపన్నపేట**

విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ధారించుకొని,అనుకున్న గమ్యాన్ని చేరుకోవడానికి ఆలోచన విధానాన్ని అభివృద్ధి చేసుకొని, ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని, పరీక్షల భయాన్ని ఎలా అధిగమించాలనే అంశాలపై ఇంపాక్ట్ ఫౌండేషన్‌కు చెందిన మోటివేషనల్ స్పీకర్ లింగరాజు మార్గానిర్దేశనం చేశారు. పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నరని సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మోటివేషనల్ స్పీకర్ లింగరాజు పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక సమావేశాన్ని నిర్వహించారు.

గోల్ సెట్టింగ్, మైండ్‌సెట్, ఆపర్చునిటీస్, ఎగ్జామ్ ఫోబియా, తదితర విలువైన సూచనలు అందించారు.

విద్యార్థులు తమ లక్ష్యాలను ఎలా నిర్ధారించుకోవాలి, అనుకున్న గమ్యాన్ని చేరుకోవడానికి సరైన మైండ్‌సెట్‌ను ఎలా అభివృద్ధి చేసుకోవాలి, ఉన్న అవకాశాలను ఎలా ఉపయోగించుకోవాలి, పరీక్షల భయాన్ని ఎలా అధిగమించాలి అనే అంశాలపై సూచనలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు భూపాల్ రెడ్డి, టీ. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఈ కార్యక్రమం స్ఫూర్తినిచ్చి, భవిష్యత్తును విజయవంతంగా తీర్చిదిద్దుకునే మార్గాన్ని చూపించిందని పలువురు కొనియాడారు.

పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తు ఉజ్వలంగా మారాలని ఆకాక్షించారు.



# పలు బాధితకుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా!!





అక్షర విజేత ,శివంపేట.

శివంపేట్ మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామ యువకుడు పెద్దపులి మహేష్ తల్లిదండ్రులకు ఆక్సిడెంట్ కావడంతో వారిని పరామర్శించి వారికి తనవంతుగా హాస్పటల్ ఖర్చులకు 15000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన శివ్వంపేట మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా . అదేవిధంగా లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల ప్రభాకర్ ఉంటున్నటువంటి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు మొత్తం కాలిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శివంపేట మండల్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకుల కోసం 5000/- రూపాయలు మరియు గ్యాస్ సిలిండర్ ఇవ్వడమే కాకుండా లింగోజిగూడ గ్రామంలో మొదటగా వారికి డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వరాల గణేష్ ,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, గ్రామ సీనియర్ నాయకులు బేస్త కిష్టయ్య ,బొమ్మిడాల ప్రభు , గులయ్యగారి కిష్టయ్య , బెస్తా భద్రయ్య ,, సంద్ర లక్ష్మయ్య, గుర్రాల బాలేష,బండారి శ్రీనివాస్, బండారి ముత్యాలు , షేక్ అలీ, రాజు , అంజి , సద్దాం శీను బాసంపల్లి నరసింహులు , పెద్దపులి సతీష్ గొల్ల స్వామి గారు, దినేష్ రెడ్డి తలారి హనుమంతు , పిల్లి సుధాకర్ , గులేగారి రవి,పిల్లి నరేష్ అందె నర్సింలు , ముస్కురి కన్నయ్య అరుణ్ , చింత శ్రీకాంత్ భవీన్ రెడ్డి, పిల్లి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు, వంట మనుషులకు సన్మానం



అక్షర విజేత,చొప్పదండి :

చొప్పదండి మండలం జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఇట్టి సందర్భంగా పాఠశాల మహిళ ఉపాధ్యాయులను వంట పని మనుషులను శాలువాతో సన్మానించి మెమొంటోతో సత్కరించారు అనంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ లైంగిక వేధింపులు మానభంగాలు అత్యాచారాలు దోపిడీ, దౌర్జన్యాలపై వివరణ ఇస్తూ అవగాహన కల్పించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొట్టమొదట ప్రపంచంలోని చికాగో న్యూయార్క్ ఓపెన్ రష్యా జర్మనీ ఐరోపా దేశాలలో ప్రారంభమైందని తెలిపారు తర్వాత భారత దేశంలో ఐక్యరాజ్యసమితిలో ప్రారంభమైందని తెలిపారు మహిళపై జరుగుతున్న అత్యాచారాల నిరోధకంపై మహిళల రక్షణ పై అనేక చట్టాలు ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలియజేశారు ఇట్టి రక్షణ చట్టాలను మహిళలు ఉపయోగించుకుని ధైర్యంగా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందుకు ఎదగాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ సంగణభట్ల సురేందర్ సముద్రాల అంజయ్య బండపల్లి మల్లికార్జున్ పాల్గొన్నారు సన్మాన గ్రహీతలు గట్టు శ్రీవాణి మాధవరపు శారద సుంకే ఉమాదేవి కుంభాల రుషియేంద్రమని గుండు పుష్పలత తిప్పర్తి ఇందిరా గసికంటి యశోద లను మరియు వంట మనుషులు లంక దేవమ్మ లంక దుర్గమ్మ లంక మంజుల లంక అంజలీలను విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి మేమంటోతో సత్కరించారు.

# క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు

## మొదటి దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు
## సర్జికల్ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్స్ డాక్టర్ సోమ శ్రీకాంత్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని దానిని మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని చివరి దశలో గనుక గుర్తించినట్లయితే సర్జరీల ద్వారా నయం చేయవచ్చని యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ ఆంకాలజిస్ట్ సర్జికల్ డాక్టర్ సోమ శ్రీకాంత్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని యశోద హాస్పిటల్స్ అనుబంధ సంస్థ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదాహరణగా జిల్లా కేంద్రానికి చెందిన 55 సంవత్సరాల ఒక వ్యక్తిని తాను హైదరాబాదులో మౌత్ క్యాన్సర్ తో బాధపడుతూ తన వద్దకు వచ్చారని ఆయన తంబాకు అధికంగా తినేవాడని దీనితో ఆయన నోటిలో పుల్లు ఏర్పడ్డాయని డాక్టర్ కు చూయించకుండా నిర్లక్ష్యం చేయడంతో క్యాన్సర్ కు దారితీసిందని చివరి దశలో తనను సంప్రదించినప్పుడు ఎడమవైపు దవడను పూర్తిగా తొలగించి ప్లాస్టిక్ సర్జరీ చేసి ఛాతి భాగం నుండి కండరాలను తొలగించి ముఖం పైన అతికించడంతో సంవత్సర కాలంగా చికిత్స పొందుతున్నాడని చివరి దశలో ఉండడం వలన అట్టి క్యాన్సర్ కణాలు పూర్తిగా చనిపోకపోవడంతో కీమోతెరపి చేయడం జరిగిందని సదరు రోగిని చూపించారు అనంతరం క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డవారు భయపడవద్దని ప్రారంభ దశలోని డాక్టర్ను సంప్రదించినట్లయితే అధునాతన పరికరాలతో క్యాన్సర్ చికిత్సను నయం చేయవచ్చని తెలిపారు. రోగికి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చికిత్స అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి అనుబంధ సంస్థ మేనేజరు నర్సింహా రెడ్డి, శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయి స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





అక్షరవిజేత,పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి శ్రీ సాయి స్కూల్లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. డిఈఓ గా సంకీర్తన, ఎంఈఓ గా నితీష్,కరెస్పాండెంట్ గా శృతి, ప్రిన్సిపాల్ గా అవంతిక, వైస్ ప్రిన్సిపల్ గా మైథిలి, పి టి గా సంజయ్, హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు గా నిఖిల్, హరీశ్వర్,పిజ్జా, తైసిన్ సుల్తానా, వన్మయి, అక్షిత, ధనుశ్రీ, మణికంఠ,అరవింద్, కార్తీక్, అరవింద్, గణేష్, అభిలాష్,హరీశ్వర్, నిఖిల్ లు వ్యవహరించారు. వీరి విధుల పనితీరును ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పర్యవేక్షించారు. బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు గా వ్యవహరించిన విద్యార్థులకు పాఠశాల మేనేజ్మెంట్ భాస్కర్, నరేష్, శివ, మహేష్ లు బహుమతులు అందజేసి అభినందించారు.

# మూడవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

## 652 విద్యార్థులు గైర్హాజరు
## ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందాల తనిఖీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. 652 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,649 మంది విద్యార్థులకు గాను17,997 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 96.5 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు.ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం డిప్యూటీ సెక్రటరీ లు యదగిరి, ఖాదర్ షరీఫ్ లు ధర్పల్లి లో రెండు పరీక్ష కేంద్రాలు, భీంగల్ లోని రెండు పరీక్ష కేంద్రాలు, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి సమీక్షించారు.

నిజామాబాద్ పట్టణంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్ లో ప్రశ్న పత్రాల నిక్షిప్తం చేసిన విధానం పరిశీలించి కస్టోడియన్ ప్రశ్న పత్రాల పంపిణీ ని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ పరిశీలించారు.జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 49 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు.. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు, హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని కంటేశ్వర్ ఎస్సార్ జూనియర్ కళాశాలలు ఏ, బి కేంద్రాలను, దాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిబపూలే జూనియర్ కళాశాల, మక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందిపేట్ లోని మోడల్ జూనియర్ కళాశాల, ఐలాపూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు. హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల, సిఎస్ఐ జూనియర్ కళాశాల, నిర్మల హృదయ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు.

పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 5 పరీక్ష కేంద్రాలను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 21 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

# స్వయం పరిపాలన దినోత్సవం

శ్రీసాయి సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్




అక్షర విజేత నారాయణపేట/ధన్వాడ

మండల కేంద్రంలో శ్రీసాయి సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ నందు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది.ఇందులో కలెక్టర్ గా వ్యవహరించిన కుమారి భవాని, డీఈఓ గా మాస్టర్ సురేష్ ,ఎం ఆర్ వో గా మాస్టర్ సోఫియాన్ ,ఎంఈఓ గా మాస్టర్ వేణుగోపాల్, ఈరోజు స్వపరిపాలన హెడ్మాస్టర్ గా నాగచైతన్య వ్యవహరించారు. వీరికి ఉత్తమ బోధన కనపరిచిన వారికి బహుమతి ప్రధానోత్సవం జరిగింది. బహుమతి ప్రధాన కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనూష బహుమతి ప్రధానం చేస్తూ విద్యార్థుల్లో పట్టుదల ,ధైర్యం ,సాహసం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఉద్బోధించారు .చిన్నతనం నుండే మంచి అలవాట్లు మంచి నడవడిక చాలా ముఖ్యమని వారు విద్యార్థులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరాటి నారాయణ పాఠశాల హెచ్ఎం అన్నపూర్ణ ఉపాధ్యాయ బృందం అనిత అంజలి అఖిల అశ్విని అనూష భారతి పాల్గొన్నారు

# ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

అక్షర విజేత,ఏర్గట్ల:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్గట్లలో మహిళా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు, ముందుగా అంతర్జాతీయంగా పేరు పొందిన మహిళా మణుల యొక్క చిత్రపటాలను చూపించి వారి గొప్పతనాన్ని తెలియజేశారు.. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ ఇంటికి కంటికి రెప్పలాగా నిరంతరం కుటుంబాన్ని కాపాడుతూ కుటుంబ



శ్రేయస్సు కోసం అహర్నిశలు తపన పడుతూ, అందరి ఆనందంలో తన ఆనందాన్ని చూసుకుంటున్న మహిళలు చాలా గొప్ప వాళ్ళని వాళ్ళని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతయని, కుటుంబంలో ఉన్నటువంటి అక్క చెల్లెలు తల్లి ఇలా అందరిని కూడా ప్రతి ఒక్కరూ నిత్యం గౌరవించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయ విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉపాధ్యాయులు అయినటువంటి ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి జ్యోతిని జూనియర్ అసిస్టెంట్ శ్రీమతి కోమలిని, పాఠశాలలో అటెండర్లుగా పనిచేస్తున్నటువంటి మహిళా మణులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దీన్. పవన్, ప్రసాద్, . శ్రీనివాస్,రాజు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేశారు



అక్షర విజేత నారాయణపేట/ ధన్వాడ

మండలంలోని కొండ్రోని పల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శివకుమార్ స్పోస్ కింద మహబూబ్నగర్ జిల్లాకు బదిలీ కావడంతో శుక్రవారం ప్రధాన ఉపాధ్యాయులు రవివర్మ, కృష్ణ కుమారు కలిసి సన్మానం చేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు శివకుమార్ అంకితభావంతో పనిచేశారని ఆయన అనుబంధాన్ని గుర్తుచేస్తూ కొనియాడారు. ఆయనను శాల్వాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సికిందర్, తిరుపతయ్య, మండల అధ్యక్షులు సురేష్ కుమార్, రాములు, రాజశేఖర్, నరేందర్, ప్రేమ్, తులసి రామ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఫోటో రైటర్ బదిలీపై వెళ్తున్న శివకుమార్ ను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం రాయితీ




అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పుర ప్రజలకు, ప్లాట్ల యజమానులకు, ఎల్ఆర్ఎస్ నుసద్వినియోగం చేసుకునేవారికి 25% రాయితీ ఈనెల మార్చి 31 అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు , చొప్పదండి పట్టణ ప్రజల 2020 సంవత్సరములో వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిష్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులకు అనుమతిలేని లే-అవుట్లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం 2025 సం. మార్చి 31 వరకు ఈ సదవకాశాన్ని కల్పించింది. అనుమతి లేని లే-అవుట్లలో 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కానీ, వాటిని కూడా సబ్ రిజిష్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడా చేల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మార్చి 31వ తేది లోపల ఫీజు చెల్లించే వారికి 25% రాయితీ కూడా ప్రకటించింది.కావున, ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని కమీషనర్ తెలిపారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సిద్ధపురం చంద్రశేఖర్



అక్షర విజేత మోమిన్పేట్

సిద్దాపురం చంద్రశేఖర్ వారి స్నేహితులకు ఈరోజు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు..
హిందూ ముస్లిం అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరికి సోదరా భావం ఉండాలని ఆకాంక్షిస్తూ ఆయన చెప్పరు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్, బిక్షపతి,ఆశ్వక్,రియాజ్,ఇర్ఫాన్, తదితరుల పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు



అక్షర విజేత సిద్ధిపేట

8 తారీకు శనివారం రోజు జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులలో రాజీ పడాలని, రాజీమార్గం రాజ మార్గమని, ఎలాంటి డబ్బులు, శ్రమ, సమయం కోర్టు చుట్టూ తిరుగుతూ వృధా కాకుండా లోక్ అదాలతో కేసులు పరిష్కరించుకోవాలని ప్రజలకు వాహనదారులకు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా సిద్దిపేట పట్టణంలో సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది మరియు అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులలో ఇలాంటి ఇబ్బంది లేకుండా రాజీ పడవచ్చని సమయము డబ్బులు ఆదా అవుతాయని ప్రజలకు సూచించారు. 08 శనివారం రోజు జరిగే లోక్ అదాలతోను లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శుద్ధ అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ సాయినాథ బాల ఆలయంలో ప్రత్యేక పూజలు !

### శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్ద గోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో.!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది ప్రముఖ సంఘ సేవకులు పెద్దగొని జిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ గురు పీఠంలో పాల్గొన శుద్ధ అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ సాయినాథ బాల ఆలయంలో పురుష సూక్త శ్రీ సూక్త అభిషేకపూర్వక షోడ శోపచార మహా పూజ చేయడం జరిగింది . అనంతరం అగ్ని ప్రతిష్ట శ్రీ మహాగణపతి అధర్వ శీర్ష హెూమము. మన్యుసూక్త పురుష సూక్త శ్రీ సూక్తహవనము. శ్రీ దత్తాత్రేయ మూల మంత్ర త్రిశతి హెూమము. శ్రీ సాయినాథ మూల మంత్ర హెూమము పూర్ణాహుతి మంగళ నీరాజనం మంత్రపుష్పం అర్చకులు వామన్ శర్మ, వంశీకృష్ణ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు . భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బరమేష్ గుప్తా ,శివంపేట మండల సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, మాజీ జెడ్పిటిసి ఉమా లక్ష్మీకాంతం,శివంపేట గ్రామ మాజీ సర్పంచ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్, మండల బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపేట యాదగౌడ్, గూడూరు గ్రామ మాజీ సర్పంచ్, స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## పలు కుటుంబాల పెండ్లిలకు ఆర్థిక సాయంతో పాటు పుస్తె మట్టెలు అందజేసిన సంఘ సేవకులు.!తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!





అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట పోచయ్య కూతురు వివాహానికి 5000 లు , బొజ్జ తండాకు చెందిన మాలోత్ రాంసింగ్ కూతురు వివాహమునకు 5000 లు శివంపేట మండల సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సాయం అందజేశారు. వీటితోపాటు అల్లిపూర్ గ్రామానికి చెందిన పంబంద సాయిలు కూతురు వివాహమునకు పెద్ద అన్నయ్య అయి పుస్తె మెట్టెలు బహుకరించారు. అల్లిపూర్ గ్రామానికి చెందిన దాకూరి రాములు అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పబ్బమహేష్ గుప్త మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు పార్టీలకు అతీతంగా అవసరమైన నిరుపేద కుటుంబాలకు నన్ను నమ్మి వచ్చిన కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ ఆర్థిక సహాయం అందజేస్తాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో శివంపేట్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీనరసయ్య, పైనం యాదగిరి, పిలుట్ల గ్రామానికి చెందిన యువ నాయకుడు పిల్లి మధు, తాళ్ల రామకృష్ణ గౌడ్ పాంబంద శీను మీనే నాగరాజ్, ఉదయ్,తాజా మాజీ సర్పంచ్ బానోత్ రాజు , గ్రామ శాఖ రాజు నాయక్, శివంపేట్ పైనం యాదగిరి, మెగావత్ జగన్, బద్దు, గోపి, మెగావత్ బీమా, మాలోత్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవములు ప్రారంభం

### ఊరేగింపుగా రామాలయనికి చేరుకున్న సుదర్శన చక్రం బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న డా.ఎమ్మెల్సీ యదవ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఉదయం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సుదర్శన చక్రాన్ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా రామనామ భజనలు చేస్తూ సన్నాయి మేళాలతో తీసుకొచ్చారు. అనంతరం గణపతి పూజ,విశ్వక్సేన ఆరాధన,వాసుదేవ పుణ్యా వచనం,నాంది,అంకురార్పణ,ధ్వజస్థాపన అగ్నిప్రతిష్ట,భేరీ తాడన,జలాధివాసం,కార్యక్రమాలు వేద పండితులు తిగుళ్ల సనాతన సారధి మంత్రోచ్ఛనులతో ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు గీత దంపతులు,తలకొక్కుల రాములు పద్మ దంపతులు,మురికి శ్యాంసుందర్ రావు అరుణ దంపతులు,యంసాని శ్రీనివాస్ సంతోషి దంపతులు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ని ఆలయ వ్యవస్థాపకులు హనుమంతరావు,ఆలయ అర్చకులు దేశాయి రాజశేఖర శర్మ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,మర్కూక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,బిఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్,లక్కాకుల నరేష్,బహిలంపూర్ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భక్త బృందం,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఫోటో మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

◆ సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్

◆ సిద్దిపేట నియోజకవర్గంలోని ఉన్న వన్ టౌన్, టూ టౌన్,త్రీ టౌన్ రూరల్, చిన్న కోడూరు పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





**అక్షర విజేత సిద్ధిపేట**

శుక్రవారం రోజు సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పై భువనగిరి గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో సంభాషస్తున్న ఫోటో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా లో పోస్ట్ చేయడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు పోలీస్ స్టేషన్లలో కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్ నుసి ఆధ్వర్యంలో మరియు అన్ని మండలాల లో ఫోటో మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలుతీసుకోవాలని పలు పోలీస్ స్టేషన్ ల లో పిర్యాదు చేయడం జరిగింది, కొందరు వ్యక్తులు నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ రాజకీయ ఎదుగుదల ఓర్వలేక అతనిని రాజకీయంగా ఎదుర్కొలేక తప్పుడు ప్రచారాలు చేస్తూ తప్పుడు మార్ఫింగ్ ఫోటో లు చేస్తూ సోషల్ మీడియా లో పోస్టులు పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద ఇంచార్జి పూజల హరికృష్ణ మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలిఅని తెలిపారు.

సిద్దిపేట నియోజకవర్గం లో ఉన్న పలు పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేసిన కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ మైనారిటీ నాయకులు కాలీముద్దీన్,ఎస్ సి సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ మహిళా నాయకులు మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్ డీసీసీ ఉపాధ్యక్షులు మంద పాండు, మహిళా డీసీసీ ఉపాధ్యక్షులు మంద వనజ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త మహిపాల్ రెడ్డి ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఏరాబోలు రాజి రెడ్డి, కేమ్మసారం రాజేష్ ఖన్నా,బైరి సాయి శేఖర్,కిసాన్ సెల్ నాయకులు జనార్దన్ రెడ్డి, అజమాత్, రాజు, రాకేష్ పాల్గొన్నారు. ఈలాంటి తప్పుడు మార్ఫింగ్ ఫోటోస్ చేస్తే వారికి తగిన గుణపాఠం చెపుతామణి హెచ్చరించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్ :**



మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్నత పాఠశాలమహిళా ఉపాధ్యాయులను మర్కూక్ ప్రాథమిక పాఠశాల మహిళా ఉపాధ్యాయిలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

నేడు మహిళలు అని రంగాల్లో పై చేయి సాధిస్తూ, ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అని చాటి చెబుతూ సమాజంలో అందరికీ ఆదర్శనీయంగా వారి యొక్క పాత్రను నిర్వహిస్తున్నారని ప్రధానోపాధ్యాయులు వెంకటేశం అన్నారు. పి ఆర్ టి యు మర్కూక్ మండల అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయినీలందరూ గృహిణిగా, ఉపాధ్యాయురాలిగా, సవ్యసాచిలుగా సమర్థవంతంగా ఉభయ పాత్రను పోషిస్తున్నారని, అన్ని రంగాలలో గొప్పగా రాణిస్తున్నారని వారు బాలికలందరికీ ఆదర్శనీయమని తెలియజేస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులైన వందన భూజాత, ఫౌసియా, మాధవి ,కవిత, కంప్యూటర్ ఉపాధ్యాయురాలు శ్రీలత లను, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితా దేవి హేమలత శైలజ , చేబర్తి ఉపాధ్యాయుని స్వాతిలను శాలువా నూతన వస్త్రాలు పెన్ను, బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు వెంకటేశం, ఉపాధ్యాయులు నరహరి ప్రసాద్, పద్మా రెడ్డి,నాగేశ్వరరావు,శ్రీనివాసరావు, రమణ రావు, గణేష్, సిద్దయ్య,కృష్ణ, బుచ్చయ్య,స్వామి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జగన్నాథం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

శిక్షణ పూర్తి కాగానే ప్రభుత్వంలో లేక ప్రైవేట్ లో ఉద్యోగాలు చేసుకోవచ్చు

ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దు ముందు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది

సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి




**అక్షర విజేత సిద్దిపేట**

వెంకట సాయి నర్సింగ్ కాలేజ్ లో శిక్షణ పొందుతున్న నర్సుల కు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు,డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు.

పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఇన్చార్జి పుష్పలత, షీటీమ్ బృందం మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, శిక్షణ పొందుతున్న నర్సులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్



**అక్షర విజేత సిద్దిపేట**

సిద్దిపేట పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలు న్యూ జనరేషన్ కాలేజ్, తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజ్, ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ పోలీస్ నోడల్ అధికారి ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు మరియు ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. మరియు ఎగ్జామ్ సెంటర్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బీ ఎన్ ఎస్ ఎస్,సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఉన్న 43 కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సంబంధిత ఎస్ఐలు పరీక్షలు జరిగే సమయం లో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండలం లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల భూమయ్య కుమారుడు మాల ప్రభాకర్ నివసిస్తున్న ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు సేవ రత్న అవార్డు గ్రహీత,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ వారిని పరామర్శించి 50 కేజీల బియ్యం 2 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు . అలాగే మాల ప్రభాకర్ కొత్త ఇంటి నిర్మాణం ప్రారంబిస్తే ఇటుక మరియు సిమెంటు పూర్తి సహాయం అందజేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాకు తోచిన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పరు . ఈ కార్యక్రమంలో లింగోజిగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొంతి సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ దొంతి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నపురం నరసింహులు బండారి కిష్టయ్య బండారి ముత్తయ్య బండారి ఎల్లయ్య బండారి శ్రీనివాస్ గారు సంద్ర లక్ష్మయ్య గుర్రాల గణేష్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు గుల్లయ్య గారి కిష్టయ్య బండారి సాయి కిరణ్ గారు డాక్టర్ సుదర్శన్ మద్దూరి సత్తయ్య కానుకుంట నర్సింలు పిల్లి సత్తయ్య పిల్లి మధు గాండ్ల దాసు. బబ్బురి ప్రవీణ్. గుల్లయ్య గారి మధు .బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు బిజిఆర్ యువసేన సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 3,మందికి రూ.4,500/- వేల జరిమానా

**డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష, 1,000/- జరిమానా**

**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్ధిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి ముగ్గురికి కలసి ? 4,500/-వేల రూపాయల జరిమాన విధించారు. ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష విధించారు.మూడు రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలుబత్తుల యాదవ రెడ్డి తండ్రి వెంకట రాజారెడ్డి, గ్రామం పెద్ద చెప్యాల, మండలం మిరుదొడ్డి.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత !
## సేవ రత్న అవార్డు గ్రహీత  బండారి గంగాధర్ !!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల భూమయ్య కుమారుడు మాల ప్రభాకర్ నివసిస్తున్న ఇల్లు  షార్ట్ సర్క్యూట్ తో  కాలిపోయింది. విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు సేవ రత్న అవార్డు గ్రహీత,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ వారిని పరామర్శించి 50 కేజీల బియ్యం 2 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు . అలాగే మాల ప్రభాకర్ కొత్త ఇంటి నిర్మాణం ప్రారంబిస్తే ఇటుక మరియు సిమెంటు పూర్తి సహాయం అందజేస్తానని మాట ఇవ్వడం జరిగింది.  ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాకు తోచిన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పరు . ఈ కార్యక్రమంలో లింగోజిగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొంతి సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ దొంతి లక్ష్మయ్య  కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నపురం నరసింహులు బండారి కిష్టయ్య  బండారి ముత్తయ్య బండారి ఎల్లయ్య  బండారి శ్రీనివాస్  సంద్ర లక్ష్మయ్య గుర్రాల గణేష్  మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు గుల్లయ్య గారి కిష్టయ్య బండారి సాయి కిరణ్  డాక్టర్ సుదర్శన్  మద్దూరి సత్తయ్య  కానుకుంట నర్సింలు  పిల్లి సత్తయ్య పిల్లి మధు  గాండ్ల దాసు. బబ్బురి ప్రవీణ్. గుల్లయ్య గారి మధు .బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు  బిజిఆర్ యువసేన సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కుల సంఘం దౌర్జన్యం

**రాత్రికి రాత్రే ఇంటి ప్రహరి కుల్చివేత**
**పోలీసులకు పిర్యాదు చేస్తే కుల బహిష్కరణ పేరిట బెదిరంపులు**
**రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బాధితులు**



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

తాము స్వార్జీతంతో ఇతరుల వద్ధ కోనుగోలు చేసిన భూమిలో ఇళ్లు కట్టుకుంటే తమపై కుల సంఘం దౌర్జన్యంకు పాల్పడిందని, రాత్రికి రాత్రే ఇంటి ప్రహరీ కుల్చీవేశారని... ప్రశ్నిస్తే కుల బహిష్కరణ చేస్తామని బె దిరించారని భాదితులు వాపోయారు. నిజామాబాద్ రూరల్ మండలం ధర్మారం ( ఎం) గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నిర్మల శు క్రవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.నిజామాబాద్ రూరల్ మండలంలోని ధర్మారం (ఎం ) గ్రామానికి చెందిన  ఎర్రోళ్ల నిర్మల సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే కుల సంఘానికి చెందిన కొంతమంది ఈ ఇల్లు ప్రహరీ గోడ మా స్థలంలోకి వచ్చిందని చెప్పడంతో ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఇంటి స్థలాన్ని పరిశీలించి ప్రహరీ గోడ కొంత భాగం సంఘానికి సంబంధించిన స్థలంలోకి వచ్చిందని,ఆ భాగాన్ని తొలగించాలని సూచించగా,ఆ విషయాన్ని ఒప్పుకొని అంగీకరించామని తెలిపారు. కానీ సంఘానికి చెందిన కొంతమంది వ్యక్తులు గురువారం అర్ధరాత్రి ఎమ్మార్వో సూచించిన స్థలంతో పాటు ఇంటి ప్రహరి గోడను కూల్చివేయడం జరిగిందన్నారు. అడ్డు వెళ్లిన మమ్మల్ని మహిళలని కూడా చూడకుండా బూతులు తిడుతూ, నా కుమారుడిపై దాడికి పాల్పడ్డారని తెలిపారు.  ఈ విషయంలో పోలీస్ అధికారులకు పిర్యాదు చేస్తే కుల బహిష్కరణ చేస్తామని బెదిరంపులకు పాల్పడ్డారని వాపోయారు. ఈ విషయంలో డయల్ 100 కు పిర్యాదు చేసిన శు క్రవారం ఉదయం వచ్చి పరిశీలిస్తామని చెప్పారన్నారు. రాత్రి రూరల్ పోలీస్ స్టేషన్ లో లీఖిత పూర్వకంగా పిర్యాదు చేసేందుకు వేళ్లగా స్పంధించలేదని. శుక్రవారం ఉదయం రూరల్ ఎస్సై అందుబాటులో లేకపోవడంతో పోలీసు స్టేషన్ లో అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.మా ఇంటి చుట్టు రాత్రులు కొంత మంది తిరుగుతూ బెదిరిస్తున్నారని, మాకు,మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని జిల్లా అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు. ఆమె వెంట శారద,లీల ఉన్నారు.

## నల్ల నీరు  కలుషితంగా
## వస్తున్నాయని కమిషనర్ కు  ఫిర్యాదు



**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి పట్టణంలోని గణేష్ నగర్ కాలనీలో నల్ల నీరు కలుషితమైకమిషనర్ కు టిఆర్ఎస్ నాయకుడు రామ్మోహన్ వినతిపత్రం ఇచ్చారు వారం రోజులుగా రంగు మారిన నీరు వస్తున్నాయని తెలిపారు కాలనీవాసులందరూ నల్లా నీరు తాగుతారని కలుషిత నీరు వస్తే తాగిన వారు అనారోగ్యం పాలవుతారని ఆందోళన చెందుతున్నారని అన్నారు కమిషనర్ తగు చర్యలు తీసుకొని మంచి తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం..



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసి విద్యార్థులతో విడదీయని అనుబంధాన్ని ఏర్పరచుకుని ఇటీవల బలీపై వేరే పాఠశాలకు వెళ్లిన ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ప్రమోషన్ పై వెళ్లిన కటుకూరి ముఖేష్, బదిలీపై వెళ్లిన రొండి చంద్రకళ, కదారి నరేష్ లను పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో ఏర్పరచుకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీరు పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాను పనిచేసిన పాఠశాల, విద్యార్థులతో అనుబంధాన్ని ఎన్నటికీ విడదీయలేమని, తాము బదిలీపై వేరే చోటికి వెళ్లిన విద్యార్థుల తమపై పెంచుకున్న ఆత్మీయ అనుబంధాన్ని మర్చిపోలేమని అన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్, చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, గొల్లవాడ ప్రధానోపాధ్యాయులు గుర్రం బాల కిషన్, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీధర్, రవి, నరేష్, మమత, స్వప్న విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**విద్యార్థులతో అనుబంధం వీడలేనిది...**
**ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ...**



## జిల్లా పరిషత్ ఉన్నత
## పాఠశాలలో నిర్వహించిన కంఠస్థ పోటీలు



**అక్షర విజేత, రాయికల్:**

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య నిర్వహించిన విస్తృత ఆవర్తన పట్టిక లోని 118 మూలకాల పేర్లు చూడక చదవాలని పోటీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 118మూలకాలను పేర్లను చూడక చదివిన తాడూరి అన్విత, ధనరేకుల గంగోత్రి, బండి శ్రీవల్లి, మామిడిపెల్లి సరస్వతి , నూకల సాత్విక్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు   రమణి  చేతుల మీదుగా సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య  ప్రోత్సాకంగా నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు యూ వి. రమణి మరియు ఉపాధ్యాయులు శంకరయ్య, సిరిపురంమహేష్, సహాభాజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, ఖమారుద్దీన్, వేణుగోపాల్, రాజగోపాల్, సురేష్, పుష్పలత, భవాని, సరోజన, శైలజ వంశీదర్రావు లు ఉపాధ్యాయులు పాల్గొని చిన్నయ్య ను మరియు విద్యార్థులను అభినందించారు.

## గౌవ్ బచావ్.. దేశ్ బచావో..
## గోరక్షణ రాష్ట్ర అధ్యక్షులు ఈసంపల్లి వెంకన్న...

అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

గౌవ్ బచావ్.. దేశ్ బచావో.. అని గోరక్షణ రాష్ట్ర అధ్యక్షులు ఈసంపల్లి వెంకన్న అన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం ఆయన దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహణ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి వేసవి దృష్ట్యా రాజన్న గోశాలలో కోడెలు, ఆవులు చలువ పందిళ్లు, పచ్చి గడ్డి, నిరంతర త్రాగునీరు పూర్తిస్థాయి పశు వైద్యుడు ఉండాలని ఈవో కి వివరించారు. దీనికి గాను ఆలయ ఈవో సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని దేవాలయ కేంద్రంగా గోశాలను ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటిలో దేశి గోవులను పెంచాలని మరియు గోవద తొలగించాలని అన్నారు. అప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంత గోరక్షక్ టోలి సభ్యులు వూట్కూరి రాధాకృష్ణా రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకార్యదర్శి గడప కిషోర్, గౌరిశెట్టి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి శ్రీపతి రాజ్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి
# కల్పించేలా పక్కా కార్యాచరణ అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ...**
**యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణలు అందజేయాలి...**
**వివిధ రిక్రూట్మెంట్ బోర్డుల ద్వారా జరిగే భర్తి వివరాలను యువతకు అందించాలి...**
**జిల్లా స్థాయి స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్...**





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా పక్కా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ  సమీకృత జిల్లా కలెక్టరేట్ లో  సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్ చైర్మన్ గా 16 మంది సభ్యులతో జిల్లా స్థాయి స్కిల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేందుకు అవసరమైన నైపుణ్యత, శిక్షణ అందించేందుకు జిల్లా స్థాయి స్కిల్ కమిటీ పని చేస్తుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 20 శాతం జనాభా తయారీ, సర్వీస్ సెక్టార్ లో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. చిన్న పరిశ్రమల స్థాపన, స్టార్ట్ అప్ కల్చర్, స్టాండప్ ఇండియా స్టార్ట్ అప్ ఇండియా వంటి వాటిపై అవగాహన కల్పన కార్యక్రమాలను జిల్లాస్థాయి స్కిల్ కమిటీ ద్వారా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి అవకాశాలు సృష్టించేలా యువతను తయారు చేయాలని అన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, కేంద్ర ప్రభుత్వ రంగం, ఆర్మీ, బ్యాంకు రిక్రూట్మెంట్ కు సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు యువతకు తెలియజేస్తూ వారు ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన శిక్షణ అందించేందుకు కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, మున్సిపల్ భవనంలో ఆర్మీ నేవీ సంబంధించి ఉద్యోగాల భర్తీ వివరాలు నోటీసు బోర్డు లలో ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎలక్ట్రీషియన్ కొరత కూడా ఉందని, ఈ రంగంలో కూడా శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భవన నిర్మాణ పనులకు సంబంధించి న్యాక్ ద్వారా శిక్షణ అందించాలని అన్నారు.  కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ ద్వారా గార్డెనింగ్, హార్టికల్చర్ లో శిక్షణ అందించాలని అన్నారు. దేశంలోనే పెద్ద కంపెనీల యొక్క ప్రస్తుత డిమాండ్ ప్రకారం మన యువతకు నైపుణ్యత ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. టీ వర్క్స్ తో సమన్వయం చేసుకుంటూ యువతకు అవసరమైన అవకాశాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. టాటా వంటి సంస్థలతో సమన్వయం చేసుకుంటూ వర్క్ షాప్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రధానమంత్రి సూర్య రష్మీ యోజన పథకం స్వశక్తి మహిళా సంఘాలు, మెప్మా సంఘాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని, వీరికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. సోలార్ ప్యానల్స్ తయారి డిజైన్ వంటి వివిధ రకాల అవకాశాలను యువతకు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాది కల్పనాధికారి రాఘవేందర్, డిఆర్డిఓ. శేషాద్రి, జీఎండిఐసి. హన్మంతు, డిఏఓ. అఫ్జలి బేగం, ఎల్డిఎం మల్లికార్జున్, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు, జనార్దన్, రాజమనోహర్, లేబర్ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు ఎంతో మేలు

**జన ఔషధి కేంద్రాల గురించి తగు ప్రచారం చేయండి**
**డాక్టర్లను కోరిన ఎంపీ అర్వింద్**







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు అతి తక్కువ ధరలకు మందులు అందుతున్నాయని , దీని ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. 7వ జన ఔషధీ దివస్ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలో గల జన ఔషధీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అది తక్కువ ధరల్లో మందులు అందిస్తున్న ప్రధాని మోడీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ జన ఔషధీ కేంద్రాల ద్వారా అతి తక్కువ ధరలో లభిస్తున్న మందుల గురించి డాక్టర్లందరూ విరివిగా ప్రచారం చేయాలని కోరారు. నిజామాబాద్ నగరంలో నాలుగు జన ఔషధి కేంద్రాలు నడుపుతున్న నిర్వాహకుడు రితేష్ ని అభినందించారు. జిల్లాలో మరిన్ని జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల కిషోర్ , నిచ్చెంగ్ కృష్ణ, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్‌ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలి

**రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్...**
**మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు, ఓపెన్ స్పెస్ ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ...**
**సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి...**
**ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ...**

**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



ఎల్.ఆర్.ఎస్ ను నిబంధనల ప్రకారం పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా సమీకృత కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజుతో పాటు ప్రో-రాటా ఓపెన్ స్పెస్ చార్జిలను మార్చి 31 లోపు చెల్లిస్తే 25శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు. స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020వరకు 10శాతం ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా, మండలం, గ్రామం, సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ, విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిడిపిసి అధికారి అన్సార్, మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా

**రాజేంద్రనగర్‌లో ఏడుగురు భూ కబ్జాదారులు అరెస్ట్..**
**నాలుగు కోట్ల రూపాయలు విలువ చేసే 600 గజాల స్థలం కబ్జా**
**నకిలీ డాక్యుమెంట్ తో పాటు ఒక్క కోటి 69 లక్షలు నగదు మూడు కార్లు 7 మొబైల్ ను సీజ్**



**అక్షర విజేత రాజేంద్రనగర్**

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి విలువైన భూమిని అమ్మేందుకు ప్రయత్నించిన భూ కబ్జాదారులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు.రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ పద్మశ్రీ హిల్స్ కాలనీలో రూ. 4 కోట్ల విలువ చేసే 600 గజాల స్థలంపై కబ్జాదారులు కన్నేశారు. దీంతో ఆ భూమి యజమానికి తెలియకుండా నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి ఆ స్థలాన్ని అమ్మేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హైదరాబాద్ సోమాజిగూడ కు చెందిన వినీత చౌదరి అనే మహిళకు 600 గజాల ప్లాట్ ఉంది.ఆమె ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఉంటుందన్నారు. ఆమె ప్లాట్ ను కొందరు వ్యక్తులు ఫోర్జరీ చేసి అమ్మినట్లు ఆమెకు తెలియడంతో గత నెలలో రాజేంద్రనగర్ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అందులో 14 మంది నిందితులు కలిసి చేసినట్లు గుర్తించామన్నారు. 14 మందిపై కేసు నమోదు చేసి అందులో నిందితులంతా బండ్లగూడ బోరబండకు చెందినవారే ఉన్నారు కబ్జాకు యత్నించిన 14 మందిలో ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1.69 కోట్ల నగదు, 3 కార్లు, 7 సెల్ ఫోన్లు, 4 నకిలీ డాక్యుమెంట్లు, లిస్ట్ స్టాపులు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించారు..పోలీసులు. మరో ఏడుగురు పరారీలో ఉన్న నిందితులను త్వరలో అరెస్టు చేస్తామన్నారు. తెలిపారు



# ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు తప్పనిసరిగా అందించాలి



అక్షర విజేత,మోర్తాడ్

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను పేద ప్రజలకు తప్పనిసరి అందించాలని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మోరా గ్రామంలో లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 12 లక్షల ఆర్థిక సాయంతో నిర్మించిన తరగతి గదులను ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడాలి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో నాలుగు అదనపు గదుల నిర్మాణానికి ముస్కు అనూప్ కుమార్ రెడ్డి 12 లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రతి కార్యకర్త వివరించాలని సూచించారు. గ్రామంలో గుడికి మరియు బడికి పెద్ద ఎత్తున విరాళం ఇచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించిన ముస్కు అనూప్ కుమార్ రెడ్డి అభినందించారు. విద్యార్థులను నిరంతరం పాఠశాలకు వచ్చి చక్కగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి ఎదగాలని కోరారు. ముస్కు రాజేశ్వర్ రెడ్డి కూడా పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి, పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని, తదనంతర కాలంలో గత ఐదు సంవత్సరాలుగా విద్యా వాలంటీర్లకు ప్రతీ నెలా 10000 రూపాయల చొప్పున వేతనాన్ని చెల్లిస్తూ విద్యాభివృద్ధి కోసం చేయడం గొప్ప విషయ మని అన్నారు. బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి మాట్లాడుతూ,దాత అనూప్ కుమార్ రెడ్డి అభినందిస్తూ నిరుద్యోగ యువతకు తమ ప్రభుత్వం ఉపాధి కల్పన అవకాశాలు కల్పిస్తున్నదని ఉపయోగించుకోవాలని అలాగే ఇతర ప్రాంత వాసులు వలసదారులై వచ్చి వ్యాపారాలు నిర్వహించుకుని సంపదనంతా వారి వారి రాష్ట్రాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల జీఎస్టీ మొదలైన ఆదాయ సంపద మన తెలంగాణ కు రాకుండా వారి రాష్ట్రాలకు వెళ్ళుచున్న దని ఇక్కడి ప్రాంతవాసులు అభివృద్ధి చెందాలని, యువత అవకాశాలను అందిపుచ్చుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, భూపతిరెడ్డి ముస్కు అనుప్ అనూబ్ కుమార్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ,కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వడ్ల గంగాధర్, యోగేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి దేవేందర్, ముస్కు రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ కమిటీ సభ్యులు అనిల్ , మసుకు రాజేశ్వర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గొర్రె లక్ష్మి, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పతాని గంగాధర్, రవికాంత్, గణేష్ గౌరవ్, క్రాంతి కుమార్, శ్రీనివాస్ ,బి,రాజేశ్వర్ రమ్య సంజయ్,నాగమణి,హనుమాండ్లు, రేణుక, నాగరాణి విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి



అక్షర విజేత, మోర్తాడ్ :

గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెలించాలని ఏఐపి కె ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కిషన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరు సమావేశంలో మాట్లాడారు. 2016 సంవత్సరంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలంగాణ ప్రభుత్వం ఆ తీర్పును వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారికి నాలుగు నెలల నుండి జీతాలు రాక అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం 9500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ వేతనాలు కూడా ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారు అన్నారు. దీనివల్ల కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మల్టీపర్పస్ విధానం పేరుతో అనుభవం లేని పనులు చేయించడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద 5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గ్రామపంచాయతీ పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు .. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు సత్తెక్క. గజనాధ్. దశరథ్.దయాల్సింగ్. మజీద్. రాజేశ్వర్. దుర్గయ్య. నర్సయ్య సువర్ణ బజ్జన గంగాధర్ చిన్నసాయన్న సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com